## లాభ పంపకము

- రైతు లేదా రైతు సమూహాల వంగడాలను, కొత్త రకం అభివృద్ధి చేయడానికి ఎవరైనా వాడినట్లుగా నమోదు ఆర్జీలో వ్యక్తపరిస్తే, ఈ కొత్త రకాలు అమ్మడం ద్వారా వచ్చే లాభంలో వాటా పొందే హక్కు రైతులకు కల్పించబడింది. కొత్త రకాల నమోదు ఆర్జీలో మూల రకాల వివరాలు (పేరు, మూలం, తరాలు, లక్షణాలు, సేకరించిన భౌగోళిక వివరాలు) తప్పనిసరిగా పొందుపరచాలి.
- లాభంలో వాటా వంతును రైతు హక్కుల ప్రాధికార సంస్థ నిర్ధారిస్తుంది.
- అలా నిర్ధారించిన సొమ్మును జాతీయ జన్యు నిధి సంస్థ నియమ నిబంధనలకి అనుగుణంగా పంపిణీ చేస్తుంది.

## నష్టపరిహారము

- రైతు హక్కుల ప్రాధికార సంస్థలో నమోదు చేయబడిన వంగడాలు, నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా పండించినప్పటికీ, చెప్పబడిన దిగుబడి ఇవ్వనిచో, నియమ నిబంధనలకు లోబడి నష్ట పరిహారము కోరే వీలు రైతులకు ఈ చట్టం కల్పిస్తుంది.
- నమోదు చేసుకునేటప్పుడు ఎక్కువ దిగుబడి / లాభాలు చూపించి, తరువాత రైతులకు నష్టాలు కలుగుతున్నట్లైతే అటువంటి కంపెనీలు లాభపడటాన్ని ఈ చట్టము అరికడుతుంది.


**డా॥ వి.ఎస్.జి.ఆర్. నాయుడు**

**డా॥ డి. దామోదర్ రెడ్డి**

పూర్తి వివరాలకు సంప్రదించవలసిన చిరునామా

మొక్క రకాల పరిరక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ

Protection of Plant Varieties and Farmers' Rights Authority

ఎస్-2, ఎ బ్లాక్, ఎన్ఎఎస్సి కాంప్లెక్స్, దేవ్ ప్రకాష్ శాస్త్రి మార్గ్, న్యూఢిల్లీ - 110012

ఫోన్ : 011-25843315, 25840777, 25843808 / ఫ్యాక్స్ : 011-25840478

వెబ్‌సైట్ :www.plantauthority.gov.in / ఈ-మెయిల్ : ppvfra-agri@nic.in


---

గమనిక : ఈ కరపత్రము శిక్షణ మరియు అవగాహన సదస్సులలో ప్రచారానికి ఉద్దేశించినది. దీనిని సాంకేతిక మరియు న్యాయసంబంధ వ్యాజ్యాలకు ప్రామాణికంగా తీసుకొనరాదు. పూర్తి ఖచ్చితత్వానికి ప్రాధికార సంస్థ ఆంగ్ల ప్రతిని చూడండి.

# పంట వంగడాల రక్షణ మరియు రైతు హక్కులు

## మొక్కల రకాల పరిరక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ


వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం

**S-2, A బ్లాక్, NASC కాంప్లెక్స్,**

**దేవ్ ప్రకాష్ శాస్త్రి మార్గ్, న్యూఢిల్లీ - 110012**





**కృషి విజ్ఞాన కేంద్రము**

కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ

(భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి)

కలవచర్ల - 533 297, రాజానగరం మండలం

తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# పంట వంగడాల రక్షణ, రైతు హక్కులు

శాస్త్రవేత్తలకే కాకుండా, పంటలలో వైవిధ్యాన్ని ఎన్నో ఏళ్ళుగా కాపాడుతూ, వంగడాల అభివృద్ధికి మూల కారణమైన రైతులకి కూడా వంగడాల రక్షణ హక్కులు వుండాలని భారత ప్రభుత్వం మొక్కల రకాల మరియు రైతు హక్కుల రక్షణ చట్టం - 2001ని రూపొందించింది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో **"మొక్కల రకాల రక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ (PPV & FRA)"**ను స్థాపించింది. ఈ సంస్థ ద్వారా రైతు/శాస్త్రవేత్త/సంస్థ/సామాజిక సంఘము కొత్త లేదా సాంప్రదాయ/రైతు రకాలని రూపొందించి యాజమాన్య మరియు లాభాలు పెంచుకొనే హక్కు పొందుటకు వీలు కల్పించబడినది.

## మొక్కల రకాల మరియు రైతు హక్కుల చట్టం - 2001లో రైతు హక్కులు విత్తనములు :

- రైతులు తమ విత్తనాలను లేదా ప్రైవేట్ కంపెనీల విత్తనాలనైనా దాచుకొని తిరిగి వాడుకునే వీలు ఈ చట్టము ద్వారా కల్పించబడినది. (సంకరజాతి విత్తనాలను దాచుకొని తిరిగి వాడుకునే వీలు సాంకేతిక పరంగా లేదు).
- రైతులు తమ పొలములో పండించిన ఏ విత్తనాన్నైనా ఇతర రైతులతో మార్చుకోవచ్చు, పంచుకోవచ్చు లేదా అమ్ముకోవచ్చు.
- ఇతర రైతులకు విత్తనాలను అమ్ముకునే / పంచుకునే / మార్చుకునే సమయంలో ఇతరుల రకం పేరుగాని, బ్రాండ్ పేరు గాని, సంస్థ పేరుతో ఉన్న సంచులను గాని వాడరాదు.
- దేశీయ/విదేశీయ విత్తనాభివృద్ధిలో "విత్తనం మొలకెత్తే గుణాన్ని అరికట్టే జన్యువుల (టెర్మినేటర్ జీన్)" వాడకాన్ని నిషేదించారు.
- రక్షణ పొందిన వంగడాలు 3 సంవత్సరాల తర్వాత కూడా రైతుకి అందకపోతే, రైతు హక్కుల ప్రాధికారిక సంస్థకు ఫిర్యాదు చేసుకోవచ్చు. ఈ ఫిర్యాదుని నిర్ధారించుకొన్న తర్వాత తప్పనిసరి అనుమతి పత్రం ద్వారా ఆ కొత్త వంగడము మీద ఉన్న గుత్తాధిపత్యాన్ని రద్దు చేసి మరో సంస్థకు బదలాయించి సరియైన ధర మరియు సమయానికి కొత్త వంగడము రైతులకు అందజేసే వీలు ఈ చట్టము కల్పిస్తుంది.

## పాత / సంప్రదాయ వంగడములు

- రైతు సంస్థలు గాని, సామాజిక సంస్థలు గాని, ప్రభుత్వేతర సంస్థలు గాని, పాత / రైతు సాంప్రదాయ వంగడాలను "మొక్క రకాల రక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ" నందు నమోదు చేసుకోవచ్చు.
- అలా నమోదు చేసిన రకాలను తామే స్వయంగా పండించి విత్తనముగా అమ్మే హక్కు కేవలం రైతులకు మాత్రమే కల్పించబడినది.
- ఈ నమోదులకు సంబంధించి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరము లేదు.

## కొత్త వంగడములు

- రైతులు కూడా, శాస్త్రవేత్తల వలె కొత్త వంగడాలను రూపొందించి నమోదు చేసుకునే వీలు ఈ చట్టము కల్పించింది. దీనికి సంబందించి రైతులకు ఎటువంటి విద్యార్హతలు అవసరము లేదు.
- ఈ నమోదు గుర్తింపు పొందడానికి శాస్త్రవేత్తలు రూపొందించిన వంగడాలకు వర్తించే పరీక్షలు మరియు నియమ నిబంధనలే రైతులకు కూడా వర్తిస్తాయి.

## రాయితీలు / గుర్తింపులు

- రక్షణ పొందడానికి, వాటికి అవసరమైన పరిస్థితులకు, రక్షణ కాలము అయిపోతే తిరిగి పొందడానికి, లాభాలు పొందుటకు పెట్టుకునే అర్జీలు మొదలగు వాటికి సంబంధించి చెల్లించే రుసుముల నుండి రైతులను మినహాయించారు. అయినప్పటికీ, వివాదాల సమయంలో వకీలు రుసుము మరియు ఇతర ఖర్చులను రైతులే భరించవలసి ఉంటుంది.
- చట్టాల గురించి తెలియక రైతులు ఏమైనా పొరపాట్లు చేసినట్లైతే, వాటిని అమాయకముగా (Innocent Infringement) తెలియక చేసిన తప్పులుగా రైతు నిరూపించుకోగల్గినట్లైతే కోర్టువారు విధించే శిక్ష నుండి రైతును మినహాయించే వీలు చట్టములో పొందుపరచబడినది.
- పంటల వైవిధ్యతను కాపాడుతూ, సాంప్రదాయ రకాలను వృద్ధిపరుస్తూ, అధిక దిగుబడి, రోగ నిరోధకశక్తి కలిగి వున్న వంగడాలను అందించే రైతుల లేదా రైతు సమూహాలకు గుర్తింపు మరియు సత్కారము పొందే అవకాశము ఉంది. దీని కొరకు "జాతీయ జన్యు నిధి"ని ప్రత్యేకముగా ఏర్పాటుచేశారు.